సి. జయా బాలకృష్ణ

# నీది చాలా సుఖమా!

"మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి. ఒక్క రూపాయితో.... కేవలం ఒకే ఒక్క రూపాయితో.... అయిదు లక్షలు, రెండు లక్షలు, లక్ష యాభయివేలు.... భాగ్యలక్ష్మి మీ ఇంటి తలుపు తడుతుంది. మీరు లక్షాధికారులు అయిపోతారు బంగారు అవకాశం...."

లాటరీ టిక్కెట్లు అమ్మేవాడు తన బండిని రోడ్డుకి వో పక్కగా పేవ్‌మెంటుమీద ఆపేసి, గొంతెత్తి గోలగా అరుస్తున్నాడు.

కార్లు, బస్సులూ, లారీలూ, ఆటోలూ రిక్షాలూ, సైకిళ్ళు, రెండు కాళ్ళతో నడిచే మానవప్రాణులూ, నాలుగు కాళ్ళతో నడిచే జంతుజాలాలూ....

రోడ్డంతా సందడిగా వుంది.

రాఘవయ్య వచ్చాడు లాటరీ బండిదగ్గరికి.

"ఏం తాతగారూ టిక్కెట్టు కొంటారా" అడిగాడు బండివాడు.

"కొందామనేగా వచ్చాను" అన్నాడు రాఘవయ్య డబ్బులకోసం జేబులో చెయ్యిపెట్టి.

"ఎన్ని ఇవ్వమంటారు?"

"ఎన్నోనా? రెండుచాలు"

జేబులోనుంచి రెండు రూపాయలు తీసి ఇచ్చి రెండు లాటరీటిక్కెట్లు తీసుకున్నాడు.

"డ్రా ఎప్పుడు?"

"వచ్చేనెల పదిహేనో తారీఖు"

"తాతగారూ."

"ఏమిటి?"

"ఒక్కమాట అడగనా?"

"అడుగు"

"ఏమీ అనుకోకుంటే"

ఒక్కసారి ఆ అబ్బాయివంక చూశాడు రాఘవయ్య.

"అనుకోనులే, అడుగు"

"మీరు ఈ వయసులో కూడా లాటరీ టిక్కెట్లు కొంటున్నారే మీకు వీటిమీద చాలా ఇంట్రస్టు అనుకుంటా...."

అంతకన్నా ఎక్కువగా అడగలేకపోయాడు కొద్దో, గొప్పో చదువుకున్న ఆ అబ్బాయి.

చిన్నగా నవ్వాడు రాఘవయ్య. "నాకు ఇప్పుడు డెబ్బయి ఏళ్లు. దాదాపు ఇరవయి ఏళ్ల వత్సరాలనుంచీ నేను ఈ లాటరీ టిక్కెట్లు కొంటూనే వున్నాను. 'ఒక్కసారన్నా రాకపోతుందా' అనే ఆశ! లేకపోతే వట్టుదల అనుకో. నేను చచ్చిపోయే లోపల, ఈ లాటరీలో వొక్కసారైనా గెలిచి, వో లక్ష రూపాయలు సంపాదించాలని కోరిక. జీవితంలో లక్షాధికారి కావాలనే కోరికయ్యా. అంతే"

"మీరు గెలిచి, మీకు డబ్బువస్తే-ఏం చేస్తారు?"

"ఏం చేస్తానా? ఓ మంచి ఇల్లు కొనుక్కుంటాను. ఆ ఇంట్లో మంచి పూలతోట వేయించుకుంటాను. ఓ నౌకర్ని పెట్టుకుంటాను. వాడిచేత మంచి వంటలు చేయించుకుని తింటాను. నాకు ఎప్పుడు ఏది కావాల్సివస్తే, ఆ వేళ్టికి అది చేసిపెడుతూ వుంటాడు. మిగతా టైములో ఇంట్లో పనులు చేసుకుంటాడు".

"మీకెవరూ లేరా?"

"లేరు....నాకెవ్వరూ లేరు పూర్తిగా వొంటరివాణ్ని. అయితేనేం డబ్బులిస్తే, అందరూ నావాళ్ళే అవుతారు"

"బాగుంది తాతగారూ! విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్. మీరు లాటరీలో గెలిస్తే, నాకు పార్టీ ఇవ్వాలి"

"అలాగే....తప్పకుండా" చిరునవ్వుతో ఇంటిముఖం పట్టాడు రాఘవయ్య.

• • •

కూరగాయల మార్కెట్టుకి దగ్గరిగా వున్నది రాఘవయ్య వుంటున్న చిన్నఇల్లు.

అదీ అద్దె ఇల్లు.

రెండు చిన్న గదులూ, ఓ చిన్న వరండా. ఓ గదిలో వంట చేసుకుంటాడు, ఓ గదిలో ఓ నులక మంచం, అదీ [illegible] వున్నది.

ఓ కుంపటిమీద రెండు పూటలకీ కలిపి ఇంత అన్నం కూడా వండుకుంటాడు. డబ్బులున్న రోజున కొద్దిగా పెరుగు తెచ్చుకుంటాడు. లేకపోతే....ఏదో పచ్చడి అన్నం.

అదిమాత్రం ఎక్కడినుంచి వస్తుందిగనక! తను పూరగాయలు పెట్టుకోలేడు. అలా అని ప్రతిరోజూ ఎవరినీ అడగనూ లేడు. ఏదో తనమీద అభిమానం వున్న చుట్టుప్రక్కల

కానీ- యీ మధ్య ఆ పద్ధతి మార్చుకున్నాడు. తను కొన్న లాటరీ టిక్కెట్టు అస్తమానం తనకళ్ళకి ఎదురుగా కనబడితే....అదో తృప్తి-వాటిని చూస్తూ, రూపాయలని చూస్తున్నట్టుగా భావించుకుంటాడు తను ఈ లాటరీ టిక్కెట్ల కోసం తను ఎంతో తగలేసాడు....ఏదో ఆశ....



గొడ్డిమందీ– ఎప్పుడైనా ఓ పచ్చడో, కూరో, ఏదైనా పండగా చేసుకున్న పిండి వంటో... ఇస్తూ వుంటారు.

ఎన్నో సంవత్సరాలనుంచీ అదే ఇంట్లో కాలం గడుపుతు వస్తున్నాడు. మరి వాళ్ళ అభిమానం అటువంటిది.

ఇంటికి వచ్చాడు.

తను కొన్న టిక్కెట్లని 'ఎక్కడ దాచాలా' అని ఆలోచించాడు

చాలా రోజులు తన పెట్టెలోనూ, ఏదో పుస్తకంలోనూ దాచిపెట్టాడు.

కాని– యీ మధ్యగా ఆ పద్ధతి మార్చుకున్నాడు. తను కొన్న లాటరీ టిక్కెట్లు అస్తమానం తన కళ్ళకి ఎదురుగా కనబడితే... అదో తృప్తి– వాటిని చూస్తూ. రూపాయలని చూస్తున్నట్టుగా భావించుకుంటాడు తను.

నిజానికి యిన్ని సంవత్సరాల నుంచీ, యీ లాటరీ టిక్కెట్ల కోసం తను తగలేసిన డబ్బు వో పది, పదిహేను వేలైనా వుంటుందేమో....

కానీ ... ఏదో ఆశ!

ఆ టిక్కెట్లని చూసుకుంటూ- తన ఆశల్ని గుర్తు చేసుకుంటూ –

గదిలో గోడమీద అతికిద్దామనుకున్నాడు రాఘవయ్య.

కానీ, ఆ గోడలనిండా, అంతకుముందు అంటించినవే వున్నాయి.

'లాభంలేదు... ఎక్కడా చోటులేదు....' కాసేపు ఆలోచించి, యింటి తలుపు మీద అంటించాడు తను కొన్న రెండు లాటరీ టిక్కెట్లనీ.

ఒక్కసారి యింటి వంక చూశాడు.

ఇల్లంతా బూజుతో వుంది, దుమ్ముతో వుంది. ఎన్ని సంవత్సరాల క్రితం వేయించిన సున్నమో మరి– గోడలన్నీ మాసిపోయి అసహ్యంగా వున్నాయి.

కిటికీ తలుపులూ రెండు గదులకీ మధ్య వున్న గుమ్మం తలుపూ పాతబడి యింది. మేకులు కొన్ని తుప్పుపట్టి, విరిగిపోయినాయి.

కొన్ని వదులు అయినాయి.

ఏ క్షణాన్నైనా వూడిపడిపోయేందుకు సిద్ధంగా వుంది.

తను లాటరీలో గెలిచి, వో లక్షో, రెండు లక్షలో డబ్బువస్తే- వో మంచి యిల్లు కొనుక్కొని హాయిగా తన శేషజీవితాన్ని గడుపుకోవాలి సుఖంగా.

అది తన జీవితాశయం.

* * *

రాఘవయ్య స్మృతులు గతంలోకి మళ్ళాయి.

బ్రతకలేక బడిపంతులు అన్నారు. బడిపంతులు సంపాదనతో రాఘవయ్య భార్య ఇద్దరు కొడుకులూ, కూతురూ, తమా బ్రతకటం కష్టమైపోయింది.

రాఘవయ్య వుండేది పల్లెటూళ్ళలోనే అయినా రెండు పూటలా, కడుపునిండా తిండి తినటమే కష్టమైపోయేది.

పై సంపాదన చేతకాలేదు. రాఘవయ్య నోరు మంచిదే. అది ఆసరాగా తీసుకుని తమ పిల్లలకి చదువులనీ, సంధ్యలనీ చెప్పించుకునేవారే గానీ వొక్కళ్ళు కూడా "మాష్టారూ! ఈ పది రూపాయలూ తీసుకోండి" అనేవాళ్ళు కాదు.

ఏదైనా పండగవస్తే ఏ పులిహోరో, లేకపోతే దొడ్లో కాసిన సొరకాయో, పొట్లకాయో... అంతమాత్రమే ఇచ్చేవారు.

దానికే రాఘవయ్య సంతృప్తిపడిపోయేవాడు.

"ఎన్నాళ్ళండీ ఈ జీవితం? పోనీ- ఆ ప్రయివేట్లకి వచ్చే పిల్లల దగ్గరే ఇంత ఫీజు తీసుకోకూడదా?" అనేది రాఘవయ్య భార్య

"నేను అడగలేను కాంతం... నా దగ్గరకి వచ్చే స్టూడెంట్సుకూడా నాలాంటి దరిద్రులే. ఫీజు యిచ్చుకోలేని వాళ్ళే. ఏదో కష్టపడి చదువుకుని, నాలుగురాళ్ళు సంపాదించుకోవాలని ఆరాటపడేవాళ్ళే.

ఎక్కడి నుంచి తెస్తారు పాపం వాళ్ళు? కాదు, కూడదంటే, వస్తులుండి, డబ్బు పట్టుకు వస్తారేమోగానీ.... అటువంటి డబ్బు నాకొద్దు.

"ఏం చేస్తాం? నమ్మి కట్టుకున్నందుకు నీకు, మనకి పుట్టినందుకు పిల్లల ... యీ కష్టాలు తప్పవు మరి ..." అనేవాడు రాఘవయ్య

రానురానూ ఖర్చులు ఎక్కువై పోయినాయి. ముగ్గురు పిల్లలూ పెరుగుతున్నారు.




### పేల్చేస్తున్నారు

"ఏమిటోయ్? ఇల్లంతా జోకులు పేల్చేస్తున్నారు?" అడిగాడు జోగినాథం.

"ఈ ఏడు టపాకాయలు కొనడానికి డబ్బు లేదోయ్... అందుకని...." చెప్పాడు రంగనాథం.

—పి. నటరాజన్ (ఇరువారం)




గత సంచిక తరువాయి

ప్రక్క పేజీ చూడండి



పాప

"ఈ మాక్సీలో నేను పదహారేళ్ళ పిల్లలా కనిపిస్తున్నానా?" అడిగింది మాధవి. రావుని.

"అది కూడా లేకపోతే ఆ రెన్నెల్ల పాపలా కనిపిస్తావు...." అన్నాడు రావు.

– మీరా (ఆదోని)

ధరలు పెరుగుతుండేవి... ఏంచెయ్యాలో తోచేదికాదు.

అప్పటి నుంచే యీ లాటరీ టిక్కెట్లు కొనటం మొదలు పెట్టాడు.

నిజానికి.... త్రాగుడూ, జూదం, పేకాటా లాంటిదే... యీ లాటరీ టిక్కెట్ల వ్యసనం కూడా—

మనిషిని సోమరిగా చేసే గొప్ప సాధనం లాటరీ టిక్కెట్టు. కష్టపడకుండా.... డబ్బు సంపాదించాలనే – పేదని బుద్ధి' అని కూడా తెలుసు తనకి.

తెలిసి కూడా, తను లొంగిపోయాడు యీ లాటరీ టిక్కెట్లకి ఎన్ని రూపాయలు ఖర్చుపెట్టాడో.... తనకి సరిగ్గా లెక్క కూడా తెలియదు.

ఇంతవరకూ వొక్కసారి కూడా గెలవ లేదు. పనిమీద పొరుగూరికి వెళ్ళినప్పుడు ... తుఫాను వచింది. ఆ తుఫానులో– తన కుటుంబమంతా, యిల్లుతో సహా కొట్టుకు పోయారు వాళ్ళ శవాలు కూడా దొరకలేదు

ఇంక అక్కడే వుండలేక, యీ వూరు వచ్చి పడ్డాడు.

రిటైరైనాడు.

వొంటరివాడు తనకొచ్చే వందరూపాయల్లో—ఏనాటి నుంచో వుంటున్నాడు గనుక, శిధిలావస్తలో వున్న యీ పాత కొంపకు పాతికరూపాయలు అద్దెచెల్లిస్తూ, మిగతా డబ్బుతో, జీవితంనిస్సారంగా గడిపేస్తున్నాడు.

నా అనేవాళ్ళులేరు. వొంటరివాడు. విరక్తి. వేదాంతం.... ఎన్ని వున్నా, యీ లాటరీ వ్యామోహం మాత్రం చావలేదు.

తను చచ్చిపోయే లోపల, డబ్బు సంపాదించి. మంచి యిల్లు కొనుక్కుని. ఆ యింట్లో తను రాజాలా ।

అయినా, తను అంత ముసలివాడు గనుక.... ! తన తండ్రి తొంభై ఏళ్ళు బ్రతికాడు. తన తాత పంద సంవత్సరాలు బ్రతికాడు

తనూ అంతే ?—..."

లాటరీ టిక్కెట్లు తలుపుకి అంటించి. తృప్తిగా చూసుకున్నాడు రాఘవయ్య.

* * *


ఆరోజు లాటరీ ఫలితాలు వచ్చినాయి. రాఘవయ్య తన యింటికి దగ్గరలో వున్న లైబ్రరీకి వెళ్ళి పేపర్ చూసుకున్నాడు.

అందులో వొక నంబరు తన టిక్కెట్టు నంబరుకి సరిపోయింది.

ఆనందం పట్టలేకపోయినాడు.

నమ్మకం కలగలేదు క్షణం సేపు.

మళ్ళీ మళ్ళీ చూసుకున్నాడు.




ప్రక్క పేజీ చూడండి

అదే నంబరు... తన నంబరే— తన టిక్కెట్టు నంబరే!

ఆనందంతో ఆ పేపరు కొని వట్టుకు వచ్చాడు. తలుపు దగ్గర నిలబడి, నంబర్లు మళ్ళీ మళ్ళీ చూసుకున్నాడు.

అదే నంబరు!

తనెంత అదృష్టవంతుడు..!

రెండు లక్షల రూపాయలు!!

తను రెండు లక్షల రూపాయలకి అధికారి!

ఆనందంతో వుక్కిరి బిక్కిరి అయిపోయాడు.. తను కొనదలచుకొన్న యిల్లూ, యింట్లో సామానూ, అందమైన పూలతోట, తనకి మంచి బట్టలూ, మంచి భోజనం..

ఓహ్! వొక టేమిటి..!

అన్నీ.... అన్నీ.... ఎన్నో.... ఎన్నో...

ఇంక ఆలస్యం చెయ్యలేదు.

తలుపుకి అంటించిన లాటరీ టిక్కెట్టు తియ్యటానికి ప్రయత్నించాడు రాఘవయ్య.

టిక్కెట్టు రాలేదు.

అప్పుడు తెలిసింది రాఘవయ్యకి.

తనెంత తెలివితక్కువ పనిచేశాడో!

నిజంగా తనకి తెలివితేటలు లేవు.

'ముందూ వెనకా ఆలోచనలు లేవు.

'ఎవరైనా యిలాంటి పనిచేస్తారా..? తను చేశాడు. తను వో స్పెసిమన్! ఇప్పుడనుకుని ఏం ప్రయోజనం!....'

ఎంత ప్రయత్నించినా, లాటరీ టిక్కెట్టు తలుపు మీద నుంచి వూడిరాలేదు.

ఏడుపు వచ్చినంతపనైంది రాఘవయ్యకి.

కాసేపు ఆలోచించాడు.

తలుపుని గట్టిగా కదిలించి చూశాడు. ఓ పావుగంటకి తలుపు వూడింది. తలుపు బాగా బరువుగా వుంది. ఎలా తీసుకెళ్ళటం? మొయ్యటం కష్టం. రిక్షాలో తీసుకెళ్తే....?

రిక్షావాడికి రెండు రూపాయలు యివ్వాలి. అయినా, రెండు లక్షల రూపాయలు వచ్చినప్పుడు, రెండు రూపాయలు ఖర్చు అయితే మాత్రం ఏమిటి....?

ఆలస్యం చెయ్యలేదు రాఘవయ్య.

రిక్షా పిలిచాడు. రిక్షాలో తలుపు పెట్టుకుని, గబగబా బయలుదేరాడు ఆఫీసుకి.




జారింది

"మా అమ్మాయి కాలు జారింది. హాస్పిటల్లో చేర్పించా" అన్నాడు ముకుంద. ఆనందంతో.

"అయ్యో ఈ కాలం పిల్లలే అలా వున్నారు. త్వరగా పెళ్ళి చెయ్యలేక పోయావా?" అన్నాడు ఆనందం.

"అబ్బా .. కాలు జారింది బాత్రూమ్‌లో నయ్యా!" కోపంగా అన్నాడు ముకుందం.

—కె. గాధాశషన్‌రావు (నకిరేకల్)




ప్రక్క పేజీ చూడండి



## ఎలా వుంది ?

కొత్త సినిమా రిలీజయింది. మార్నింగ్ షో వదిలారు. మాట్నీ ప్రేక్షకులు ఎదురయ్యారు వాళ్ళకి.

"ఎలావుంది సినిమా ?" అడిగాడో యువకుడు.

"త్వరగా వెళ్ళండయ్యా ఫస్ట్ షో వుంటుందో వుండదో.." చెప్పాడు ఆసామీ

– టి. గోపాలకృష్ణమూర్తి (చిట్రగుంట)

అతి కష్టంమీద, తలుపుని ఆఫీసు లోపలికి తీసుకువెళ్ళాడు. అక్కడ జనం చాలా మంది వున్నారు. లాటరీ టిక్కెట్లు ఆఫీసువాళ్ళు, ఇన్‌కమ్‌టాక్స్ డిపార్టుమెంటు వాళ్ళు, యింకా లాటరీలో గెలిచినవాళ్ళు.... యింకా ఎవరో చాలా మంది వున్నారు.

తలుపు మీద టిక్కెట్టు చూపించాడు రాఘవయ్య. ఆ తలుపుని, దానిమీద లాటరీ టిక్కెట్టునీ, అది మోసుకొచ్చిన రాఘవయ్యని చూసి ఆశ్చర్యపోయినారు అందరూ! నవ్వుకున్నారు కొందరు. రాఘవయ్య చేసినపనికి. మొత్తం మీద, చివరికి ఆఫీసువాళ్ళు రాఘవయ్యకి డబ్బు యిస్తామన్నారు.

"మేము మీకు రెండు లక్షల రూపాయలు యిస్తాం. ఓ పావుగంట మీరు వో ప్రక్కగా కూర్చోండి," అన్నారు వాళ్ళు.

రాఘవయ్య ఆనందానికి అవధుల్లేవు ఇంకొక పావుగంటలో.... తను రెండు లక్షల రూపాయలకి అధికారి.... తన జీవితాశయం తీరుతోంది....'

'ఎంత అదృష్టవంతుడు యీ వయసులో రెండు లక్షల రూపాయలు గెలిచాడు....!' అక్కడ అందరూ అనుకుంటున్నారు రాఘవయ్య గురించి.

రాఘవయ్య తలుపుని తీసుకుని అక్కడే వున్న వరండాలో కూర్చుందామని కదిలాడు అయిదారు మెట్లున్న వరండాలో, మొదటిమెట్టు దిగాడు తలుపుతో—

కాలు జారింది.

అయిదు మెట్లూ దొర్లుకుంటూ క్రిందపడిపోయాడు. అంత విసురుగానూ తలుపువచ్చి రాఘవయ్య మీద పడిపోయింది.

క్షణంలో జరిగిపోయింది యిదంతా! అక్కడవున్న జనం హడావిడిగా రాఘవయ్య దగ్గరకి చేరుకున్నారు.

రాఘవయ్యమీద పడ్డ తలుపుని తీశారు.

నిర్జీవంగా పడిపోయి వున్నాడు రాఘవయ్య!

'అయ్యో! పెద్దవయసులో.... పాపం.... అయినా డబ్బుల మీద చూస్తుండగానే కన్ను మూశాడు...

"అయ్యో పాపం.... డబ్బు వచ్చిందన్న ఆనందమేగానీ, ఆ డబ్బుతో వచ్చే ఆనందాన్ని అనుభవించలేకపోయాడు....' తలా వొకరూ, తలావొకవిధంగా సానుభూతి పలుకుతూనే వున్నారు.

ఇవన్నీ వినిపించని స్థితిలో.... ప్రశాంతంగా దీర్ఘనిద్రలో వుండిపోయాడు రాఘవయ్య!

"ఓ స్నేహితురాలు చెప్పిన వో చిన్న సంఘటన ఆధారంగా...." –రచయిత్రి ✱

